


### 10 సెకన్లలో నేరస్తుడి ఆచూకీ..

రాష్ట్రంలో ఎఫ్‌పీబీ సాధించిన సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం 10 నుంచి 15 సెకన్లలోనే నేరస్తుడి ఆచూకీ కనిపెట్టగలుగుతున్నారు. నేరస్థలంలో సేకరించిన వేలిముద్రలు, ఇతర ఆధారాలను తమ వద్ద నిక్షిప్తమై ఉన్న వాటితో పోల్చి(స్కానింగ్).. అతి తక్కువ సమయంలోనే ఆ నేరస్తుడు ఎవరు అనే పూర్తి వివరాలు చెప్పేస్తారు. ఇందుకోసం 'ఆటోమేటెడ్ ఫింగర్–పామ్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం'ను ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఇప్పటికే సేకరించిన వేలిముద్రలతో.. కొత్తవి సరిపోలకపోతే వాటిని కూడా గుర్తుతెలియని వేలిముద్రలుగా సేకరించి నిందితుడు పోలీసులకు చిక్కిన తర్వాత వివరాలు నమోదు చేస్తుంటారు. ఇందుకోసం హస్త ముద్ర లైవ్ స్కానర్, వెబ్ కెమెరాలతో కూడిన 98 పరికరాలను ఉపయోగిస్తున్నారు. వీటిని ప్రతి పోలీస్ సబ్ డివిజన్‌కు అందించారు.

# వేలి ముద్రతో పట్టేస్తారు..

- దేశంలోనే బలమైన ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏపీ సొంతం
- రాష్ట్రంలో 10 లక్షలకు పైగా నిందితుల వేలి ముద్రలు నిక్షిప్తం

**సాక్షి, అమరావతి:** ఎంత పెద్ద నేరం చేసిన వ్యక్తినైనా వెనువెంటనే పోలీసులు పట్టేస్తున్నారు. నేరస్థలంలో ఆధారం దొరికిన క్షణాల వ్యవధిలో నేరస్తుడిని గుర్తించి.. కటకటాల్లో పడేస్తున్నారు. దీనికంతటికీ కారణం వేలి ముద్రలు. మన రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో నిపుణులైన సాంకేతిక సిబ్బందితో ప్రత్యేకంగా ఫింగర్ ప్రింట్ బ్యూరో(ఎఫ్‌పీబీ) ఉంది. ఇది కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించుకుంటూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పటివరకు పది లక్షలకు పైగా వేలిముద్రలను డ్యాష్ బోర్డులో నిక్షిప్తం చేసిన రికార్డు ఆంధ్రప్రదేశ్ ఎఫ్‌పీబీ సొంతం. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన నేరస్తులు, అనుమానితులకు సంబంధించిన 9,51,457 వేలిముద్రలతో పాటు నేరస్థలంలో దొరికి.. నిందితులు దొరకకుండా ఉన్న 49,710 వేలిముద్రలను ఎఫ్‌పీబీ అధికారులు డ్యాష్ బోర్డులో నిక్షిప్తం చేశారు. మొత్తం 10,01,167 వేలిముద్రలను సేకరించిన అధికారులు.. నేరస్థలంలో దొరికిన ఆధారాలకు వీటిని సరిపోల్చి చూసి నేరస్తులను పట్టుకుంటున్నారు. ఇందుకోసం వేలి ముద్రలు నిక్షిప్తం చేసిన సాంకేతిక పరికరాలను కూడా అన్ని పోలీస్ యూనిట్లలో అందుబాటులో ఉంచారు. ఇంత పెద్ద మొత్తంలో వేలిముద్రలు సేకరించడంలోనూ.. దుండగులను పట్టుకోవడంలోను దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉంది.

**సంవత్సరాల వారీగా వేలి ముద్రల ద్వారా పరిష్కరించిన కేసులు**

| వివరాలు | 2018 | 2019 | 2020 |
|---|---|---|---|
| క్లూస్ టీమ్‌లు పరిశీలించిన నేర స్థలాలు | 3,304 | 3,369 | 2,811 |
| వేలిముద్రల ద్వారా పరిష్కారమైన నేరాలు | 553 | 512 | 373 |
| పరిశీలించిన గుర్తు తెలియని మృతదేహాలు | 303 | 272 | 181 |
| వేలిముద్రల ఆధారంగా గుర్తించిన మృతదేహాలు | 9 | 14 | 15 |

సాక్షి ప్లస్ Sun, 28 February 2021
https://epaper.sakshi.com/c/58741336